ఊరింగ రొండు జాములకు అయిలయ్య అని పెండ్లాం సత్తెమ్మ, పెద్ద కొడుకు పోశాలు కలిసి పెరట్లగోడ గడ్తాండ్రు. గాఒక్కగోడగడితె అల్లకవి ఇంకో అట్టయితది. గింత గింజ గిదపు వోస్కుంటక్క. ఎవుసం సామాన్లు బెట్కుంటందుక్కయిద్దని నాలుగైదు రోజుల సంది కట్టుటం మొదలెట్టిన్రు. అయిలయ్య గోడ సౌకం జూస్కుంట కూనిరాగం దీస్తాండు-"ఏటికి యాతం బెట్టి, ఎయ్యి పుట్లు పండిత్తే— ఎన్నడొక మెతుకెరుగనన్నా, గంజిలొక మెతుకెరుగనన్నా నాయాతె మెప్పుకు దీరనన్నా...."

"అం...సాల్‌సాలు. సనిగానివి. ఏమో గిప్పుడే పదాలు సుదవ్‌జేస్తివి పొందుగ గూసోని? నాకీడ నిలవడి నిలవడి నిలవడి ఒళ్లు దిమ్మతోంది. పాసం కులాసలేక...." యాష్టకొచ్చింది సత్తెమ్మ.

సత్తెమ్మ కోపానిక్కత్తె అయిలయ్య మస్సుల నగిండు. ఇంక జెర్ర పిల్లరి జేద్దా మనుకున్నడు. అప్పుం అది బల్లోనోటి నోరు దిప్పుకుంట "ఏందేయ్ ఒళ్లు వాగలే కుంటె మందు దింటనె ఉంటివి. కల్లుగిస దాగినెవెవో ఒళ్లు దిమ్మతాంది. మందు దింటు న్నాను. మొగడో మందుదింటున్న. మందు పత్తెం దీరెదాక మందలిస్త్యాకు. మత్త రొట్టెలు పొంగె కల్లు. పూరెమొద కోడిపిల్లలు. మందు దింటున్నా. అనుకోల్ల అని సెంత పప్పు నానబోసి గారెల్జేసి మందు దింటున్నా ..." అయిలయ్య పాటకు సత్తెమ్మ మొకమంత మాడుకొక్కలె జేసుకున్నది. పోశాలుకు అయ్యపాట ఇశిత్ర మనిపిస్తాంది. అయిలయ్య కుశాయిండు. ఊటగా పదం మల్లిందుకున్నడు. "నాన బోసి గారెల్జేసి మందు దింటున్నాను మొగడో మందు దింటున్నా. పోరికొక్కటియ్యలేదు. బోరనీకి ఇయ్యలేదు. కక్కుకుంటా ఒక్కడాన్నే మెక్కి తింటినీ. మందు దింటున్నా గొత్తికూర వొండుకోని మస్తీరింద దూసోని, పండి కుండ కల్లు తోని మందు దింటున్నా'' అయిలయ్య పదం పూరాగ్గాక ముందె సత్తెమ్మ తిట్టుడు సురుజేశింది.

"ఛీ. పరాక్కపోనోలె ఎంత సక్కని పదం బాడవడ్తివి? పొక్కనయ్య. ఎన్కటి ముందటిక్క ఎన్నడో గొత్తి కూర కల్లు కుండ దెచ్చిపెట్టినట్టు బాడ్తానవ్, ఏమున్న తిరము న్నాది? నీయవ్వ పండిచ్చిందా? నీ యన్న పండిచ్చిండా? పెయిమీది కట్టుబట్టతో నెల్లగొడ్తే రెక్కలకష్టం జేసోక్కని. కెష్టపోసి యింత యిల్లు అకిలి చేసుకున్న. ముందా ట్కుంచి గట్టదినే దాన్నయితే నువ్వు ఇయ్యాలటికి బుడ్డగోశి బెదొక్కని యూడవోదువో సన్నాసులల్లా ..." సత్తెమ్మ అయిలయ్య మీదికి ఎగవడ్డది. 'మొన్నటిదాక పండి పండి జెరంతోని, లేశి నస్తేస్తున్నా యింత యిదిలేదు. ఎక్కడి ఎక్కడి దిక్కుమాలి నోనివో నా గండంకు దొర్కినవ్-" ఎగ వడుడంత ఏడ్పయిపోయింది. సత్తెమ్మ ఏడ్పు సూశి అయిలయ్య మన్సు నీల్లయింది.

"ఏహె, ఏడ్వకు. నీయవ్వ! నేనేదో సమ్మత్కంటి, నీవాడ్గినె ఏడుస్తవేందిరా నీయవ్వ?" పోశాల్ని సూసుకుంటున్నడు. అయిలయ్య. సత్తెమ్మనిగేమనొద్దు. అంటను కున్నడు. సత్తెమ్మ లోపల్లోపల గుసుస్తనే ఉంది. "నమీను రాబట్టి, పదాలు మానడామె సరసం మొమ్మనడామె" అనొక్కని పదం యాజ్జేసుకోని "నీ పదంకు నా బారెడ్డు యాజ్ఞెర్కిండో కన్నిబ్దెల మాదోడు" అను కుంది.

ఎండేమో మా పూటగ గొడ్తాంది కండల్గరిగి కెమ్మత్యేటట్టు. ఇగ సత్తెమ్మ పెయ్యిబాగలేదు. గామొన్న పేటకుబోయి డాక్టరుతాన సూదుల్దీస్కొ నొచ్చింది. జెర నయమైంది నిన్నిమొల్లా. పోశాలేమో మన్ను కళ్ళెపెళ్ళె తొక్కి, వొంగి పారతోని మన్ను గుంజి యిస్తాండు. శేతగాకున్న,

# ఫైరింజన

దేవరాజు మహారాజు




శెకెటోల్లెప్వల్లేరని - మన్నందుకోని ముద్దలేసి గోడమీద మొగనిక్కె యిశిరేస్తాంది సత్తెమ్మ. అయిలయ్యా, మన్ను తోడెం తోడెం దీసుకుంట, సద్సుకుంటగోద బొంద్దుగ పెడ్తాండు. "బుచ్చాలాడవోయింది? జెరనిబిలువ్. పనుల నిడ్వాల్నాలో, పొద్దొంగబట్టి, ఊడనేమె పనిగాక పోతుందె" అంటున్నడు అయిలయ్య.

"మదనష్టపోరి ఏడవోయిందో ఏమో! నోరంత బొంగబిచ్చినా రాదు" అని అనుకుంటనే బిచ్చిందీ సత్తెమ్మ. "బుచ్చాలు .... ఓ బుచ్చాలూ.... ఏడ

వచ్చినవే నీ మీద మన్నువడ! ఎదిగిన బిడ్డ వున్నట్టేగని గీడున్న పుల్లగాడ వెత్త అన్కుంట తిర్తనే వుంది.

బుచ్చాలు యాణ్ణించో ఉర్కొచ్చింది.

బుచ్చాలుకు బుగులయింది. అయ్యొత్తే గోడ దిగిరాడు గని అవ్వగిన గొత్తదేమో నని.... గింతసేపు ఒనమోల్లింట్ల ఒనగుంట లాడొచ్చినందుకు.

సత్తెమ్మ పని మీదుండె గాబట్కె జంగిలి మాటలు దిట్టి ఊరుకుంది. గని కొట్టలె గంతే సాలనుకుంది బుచ్చి.

“గాదొడ్లెకు బోయి గొడ్ల నిడ్సి ఫో. జెర మేత మేత్తయ్” - కోపం దీరినంక అన్నది సత్తెమ్మ.

దొడ్డి యాణ్ణో లేదు. యింటి కాణ్ణించి పదడు లేస్తె గదే, దొడ్లె కాన ఘసురం వుంది గని, అయన్ని యాండ్లయి గావు. పైశ్వరసామిఁయి, జట్టలచ్మిగానియి, గుండె బోయిన మైసయ్యాయి, నామాల యాది రెడ్డియి, కుకునూరి అనువాండ్లయి అందర్వి గల్సున్నయ్.

సుక్కలావు, పిల్లికండ్ల బఱ్ఱె, పల్లదుడ్డె, ఒంకర కొమ్ముల దున్నెగీ నాలుగే అయిలయ్యాయి....

బుజ్జాలు మల్ల మాట్లాడకుండ గమ్మున ఎన్కకు దిరిగింది. అవ్వ జెప్పిన పసేద్దామని. కని మల్ల ఒనమోలింటికేబోయి ఓన గుంట లాడ్తామనిపిచ్చింది. అల్లింట్ల శిన్న బిడ్డ పేరు శెంద్రి. ఎన్నాటలాడ్తది? ఎన్ని పదాలు పాడ్తది. బోయి నేర్పమంటె సాలు యాష్టలేకుండా శెప్తది. ఇయ్యాల్ల అంటాల్లప్పుడు పసందైన పదం బాడింది-“నాగసరం బాడుకుంట నడిబాటలకెల్లి రాంగ, నాగసరం నాదులకయ్యా నా రామయ్యా నడుములో జల్ జల్ మనెనయ్యా. పద్దనాపు అడవిలోనె, నీ అడుగు గురుతుబట్టి, మొగిలిపువ్వే అనుకోనయ్యా నా రామయ్యా, మొక్కె ఒల్లె దాసుకుంటయ్యా’’ – పదం యాదికి రాగంనె మన్సంత సల్లగయింది. రోజువోయి రోజో పదం నేర్వాలె—అనుకుంది బుచ్చాలు.

“ఓ పోల్లా....బుచ్చాలా....’’

యింతలకె తల్లి మల్ల బిల్సినట్టుందని ఆగింది.


“ఇగో మల్లగిట్ల ఎవ్వలిండ్ల బోంటన్నవో దిరిగేవు. జెర శెప్పిన పని జెయి. మే పీడ ఎండల వస్తెస్తాంటె నీ మూరి మీద బడి ఎట్ల దిర్గాలనిపిస్తాందే యిన్నవా ఆఁ’’ కూతేసినట్టు శెప్పింది సత్తెమ్మ.

“ఆఁ- యిన్న యిన్న దొడ్లెకే బోతాన’’ అంటని అడుగులేసింది. తల్లి మల్ల బిల్సి మాట పాబందుగ శెప్పె తలకు ఇగ ఎటూ పో బుద్ధికాలె బుచ్చాలుకు.

నిన్నొద్దెనె అయ్య, అవ్వ, పోశన్న ఎండల కట్టబడ్తాండ్రు. తానేమో ఆటకు బోయింది. ముందాలెన్న కాలమయితలేదు. శెన్న కట్టం గంగపాలన్నట్టు ఏం జేసినా కడ్పు నిండ్తలేదు. ఇంట్ల ఒక్క గింజ దాపకుంలేదు. ఇంక తన లగ్గం జేశెటందుకు యింట్లందరు ఎంత తిప్పలు పడ్తాండ్రో యింట్లెవ్వరు మంచి బట్టగట్టరు.

“పండ్గకో అంగి పట్టించొకరాదుర’’ అంట అయ్యంటె “నీ యవ్వనా కెందుకె, వొల్లంత శిట....శిట. బుచ్చాలుకు లంగదేరి’ అనంటడు పోశన్న. ఇక అవ్వ పెయ్యిమీద దారానికె రెండు నల్లపూసలు, పుస్తె, పోతే ఇగేమిఁలేదు.గ్గా మొన్నపొలంనాటు వెడ్తాంటె పట్టిల్గాడ బోయినయిగా శెంద్రయ్య పటేల్ పెండ్లంకై తేటే, గండీలు, కత్తెరబోసీను, దుద్దులు, కాకర్లు, తుత్తె, నాగసరం ఇంక శానశాన ఉన్నయ్‌గని- అల్లది ఉనోళ్లల్ల ముచ్చట. తింతానికె కుండల కూడే వుండదాయె. గయ్యేడొస్తయ్? గిట్ల గిట్లనే పికరు జేసుకుంట, గాన్నించి బుచ్చాలు వదడులేశె తలికి, శెంద్రయ్య పటేల్ బాట వొంట వొయ్యెటోడు బెబ్బ కాగిపోయిండు.

బుచ్చాలగనిపిచ్చింది. ‘ఒఫో పోల్లా పెద్దదయ్యింది. ఆఁ....’ అని శెంద్రయ్య మాటగనే అన్నడు. బుచ్చాలు దబుక్కున మీదిక్




మీదికి నూకింది.... 'అమ్మో గేడా!' అన్కుంది. గుండెలబుగులయింది. శక్క రొచ్చినట్లయి, పక్కకు జర్గి గోడ పొంట బాటెమ్మటి బర్రబర్ర ఉరికింది.

చెంద్రయ్యను సూశి బయ పడేటందుకు, పాపన్నతాశిల్దని తీర్గే వుండడు. గని, సల్లగ బక్కగ పొడుగుంటడు. సీన్మల ఆ డోల్ల నెత్కబోయెటోన్కుండె బుర్ర మీసాలు గూడ లేవు. గని కండ్లెర్ర గుంటయి. గొంతు బొంగు.

బుడ్వాలు నడిశి పోతాంటె గమ్మతు గని పిస్తాంది. చెంద్రయ్యకు. దానికి ఒయసుసు దాశిపెట్ట శాతగాక నోర్లు తెర్సుకున్న సిప గులుగ్గా మొన్న నాత్రి పేటల దొర్కిన కొత్త సర్కు బాపతుది. కావాల్నని, వాలా యించి .... యెల్లి పెట్టిన సంగతి యాది కొచ్చి, కుశయిండు యెంబడే సగిండు.

సప్పుడిని, అయిలయ్య ఎన్కకు సూశిండు ఊరి సర్పంచు చెంద్రయ్య పటేలు తన దిక్కే ఒస్తాడు.

సూడంగనె. నూ త్తోటి గుండెకాయ గుచ్చినట్లయింది. గని మల్ల మీది కన్నడు దండపుయ్యా. ఏః యాల్లిప్పుడెటో ఎల్లిండ్రు?"—

"లే లే! ఎడ్డిగని, ఏమూడె యింక గోడ గానే లేదులే"

"యాడాయె పటేలాగా మొన్న సుడుపు జేశి కప్పు లేపంగనె అన పెంట్లు మండ వాయ్య, అనొచ్చి గోడంత తెర్లాయె. ఇగ ఆరాలని, నిన్నా కొని ఇయ్యాల వెడ్తాను" గోడ పెట్కుంటనె అన్నడు అయిలయ్య.

"సరెగని బాయికి మోటర్ పెట్టించు కుంటరా లేదా?- నువ్వ మీ తోటోండ్లు జూసుకొని, ఏ సంగతైంది శెప్పుండ్రి.- ఇంతజాం జేస్త! మొన్నగా మన్నెబాయి కాడ. మోద్దు మారిగానికి, గండ్కం గంగన్కి మంజూరు జేపిచ్చిన. ఇప్పిచ్చినా లేదా నలుగున్నడుగుగా ఏనుగు అను మయ్యకు పూడెక బావుల అప్పు ఇప్పిచ్చిన నా కేమన్నొస్తున్నదా? ఊల్లె సర్పంచు గిరి

ఉన్న కాడ్కి అందరికి మంచి జెయ్యాలని వా ఖాయిషు. మోటరు పెట్టించుకోండ్రి జల్దిన ఇగ పొంటె గొట్టంగ శేశి, మోటల్గొట్టు దుండదు.''– అన్కుంట సర్సర్ర ఎల్లి పోయిండు సర్పంచు.

అయిలయ్య ఆయన్దిక్కే సూశిండు సాన సేపు. ''పై సగల్లోన్ది రాజ్జెం....లాబ మొకని దైతె, కట్టమొకడు శెయ్యాలె''– అంట గుల్గిండు అయిలయ్య.

గోడ అవుతల్నించి పటేల్ మాట లిన్నిరి "ఊఁ....ఎల్ల వెట్టిం డ్తియ్...." పత్తెమ్మ యిసుక్కని యిసిరేష్టం యేస్తె, మల్లపోయి అయిలయ్య ఈపుల పడ్డది మన్ను ముద్ద.

అదిరి పడ్డడు అయిలయ్య – ఎన్కకు సూసోక్కని.

"ఏందేయ్. నంజమీది కోపం గుంజ మీద్దీశినట్టు, నామీదే త్తివి? మనస్తనానికి సర్స మాట్తాన్నవ్....గట్ల "నే మేమాఁ గులుకున్నడు అయిలయ్య ఈపుల మన్ను దీసు[illegible].

[illegible]లుగాడు శిన్నంగనగిండు. సత్తెమ్మ కి[illegible] మన్నది.

గోడ వెట్కం జోరు జోరుగ అయితనె వున్నది. ఆకలికూడ అంత జోరుగ అయితాంది. వాంల్లకు అంబటాల్లప్పుడు తాగిన గెంజి, నాలుగు మెత్కలు అరిగి శాన సేపయింది. ఇగ సత్తెమ్మ ఈన్నించివోతె, గటొక్కండితె పొద్దీకి తినుడయితది. గని ఈపని యేడిదాడ వెట్టి బొయ్యేటట్టులేదు.

తల్లి, కొడుక్క – ఇప్పుడెండలలేవు. మెల్ల మెల్లెంగ నీడ అల్ల మీదికి పాకొచ్చింది. గిప్పుడు సొంతం గోడ నీడ లున్నరు.

ఉన్నట్టుండి ఒక్కసారి ఊళ్లె ఆడోల్ల లొల్లి ఎక్వయింది. గదేం లొల్లో ఎందో అయిలయ్యకు తెల్వలె.

'వయ్యో! మంటలే. గుడిసెల్వాయనే–" అంట ఆడోల్లు, పిల్లగాల్లు, మొత్తుకుంటున్న సప్పుడు ఇనవడి, గోడమీద కూకునోన్డల్ల దెబ్బకు నిలవడి సూశిండు. ఊరి గుడిశె లన్ని కనిపిస్తనే వున్నయ్. ఊరి నడ్మ లచ్మిగాని గుడిశె అంటుకున్నది.... ఏం ఆలోచన శెయ్యకుండ ఆత్రంగ గోడదుంకి "ఇండ్లు గాల్తానయ్ రాండ్రి' అనుకుంట అయిలయ్య ఉరికిండు. ఉరుకంగ ఉరుకంగ తొవ్వ కెదుర్గ, దమ్మొగ బోసుక్కంట బిడ్డ రాబట్టి. 'ఏంద్విడ్డ ఏమాయెనె'

బిడ్డకు ఏడ్పుగని మాటలొస్తలేవ్. 'పస్ల నిడుద్దామనుకునే తలికి, కొట్టమంటుకున్నదే కాల్తాంది–' గా మాటింగనే, అయిలయ్యకు తన బతుకు కాలినట్టనిపిచ్చింది. గుండె గాలింది. ఉరికిండుఊల్లెమందిని పిల్సుకుంట గుంపులు గుంపులుగా వొయింద్రు. మొగొల్లు ఊల్లె తక్వ మందుర్ను. పొద్దుగాల శేల్కల పొంటి పోయినోల్లు ఇంక రాలె! ఉనోన్లల్లయితె. కుండలు, బిందెలు దెచ్చి నుర్రి బాయికాడ్కి.

పూరి గుడిసెలు గాబట్టి మంటల్ బాగ లేసినయ్. అటు, ఇటు అన్ని గుడిసెలకు అంటుకుంటాన్నయి. మంటలు మొగుల్ను తాకేటట్టు. ఆడోల్లు నీల్ శేదుతాండ్రు, మొగోల్ళు సత్తనే ఉండ్రు.

శెంద్య పటేలుదుకొచ్చిండు– పటేలుది మిద్దె. దాని సుట్టు ఇంకో ఇర్వయిండ్లోలయి గూనయి గవన్ని గటు గడ్డకు అలగున్నయ్. అయ్యి వోంగ గీగుడిశెలన్ని గాలెటట్టున్నయ్.

"పొయింద్రి .... పొయింద్రి .... ఓరి కొమిరిగా నువ్వుందోక్కని దబదబ శేదరా దుర– బుగులు వడకుండ్రి నే నున్నగద. ఊరు మంచికోసానిక్కె ఏమైన జేస్త. గిప్పుడే యాదగిర్ని సైకిల్మీద పేటకు దోల్న. పైరింజనొస్తాదోచ్చు. ఆ నీల్లకారోల్లు ఒచ్చేదాక కట్టవడి బచాయించుకుంటుండాలె! పొయింద్రి – సొన్తాన్లు దెచ్చి పక్కపొంన శేదుట్రి. గిర్కమించే అంటే ఎన్నడు గావాలె? – శేది పొయింద్రి.... పొయింద్రి''–గట్టిగ అరుస్తాడు.

సూస్త సూస్తనే అందరొచ్చింద్రు. సల్లార్పుతాంద్రు.గని ఎంతకేమయితది?గటు

గడ్డాములాయె. సొప్పాముఁలాయె. నీల్లు దెచ్చి సల్లెదాకుంటాయి? బిస్సున గాలి పోతానయ్. గిటు గుడిసెల కప్పిందిగూడ తాటాకులాయె.

ముసలోల్లను, శిన్నపిల్లల్ను ఎత్కవోయి దూరం ఏశి ఒస్తాంరు బయిసోల్లు. గా గొల్ల మల్లేశంవోల్ల పోరడు లోపలున్నడంట. మర్శింరు గంతె—సచ్చిండు పోరడు!! సామిగాని పెండ్లాంమీద కాలెడ్డి మొద్దు వడ్డదంట జబ్బమీద....అత బిట్లనే వడ్డది...ఇగ గాసాలోనింట్ల గట్లనేలయింది. బంటు రాజుగాని యిల్లంత యే [illegible]కె కాలి కూలింది. వాండ్ల రాతలు మం[illegible]కె పట్క–వాండ్ల వాండ్లు ఎవలూ సావలె.

గాడ ఎవ్వలుగూడ, గిదెవ్వనిల్లు గదెవ్వనిల్లని సోంచాయిస్తలేరు. ఇంత వరకు అల్లఅల్ల నడ్మ శిన్నశిన్న జగడాలు అయినాగని.... దేవుని పున్యాన. గిప్పుడయితె కల్సి నీల్లు వోస్తాంరు....

అయిలయ్యిండె గుడిశె గూడ మంటలోటి నగుతాంది. అది సూశిన అయిలయ్య. పత్తెమ్మల పానాలు మసయినయ్. అయిలయ్య, పోశాలు.... ఇల్లు వాండ్లందరు, ఊల్లెవాండ్లు కొందరు నీల్లువోస్తనేవున్నరు. అందకుంట, మంట లురుకుతనే ఉన్నయి–ఊరు ఊరంత లొల్లి .... దేసంల అన్నిజాగలల్ల ఉన్నట్టు–పేద పేదోల్ల యిండ్లనిండ మంటలే! శెంద్రయ్య పటేల సంటోల్లు ధైర్నం శెప్తనే ఉన్నరు....

“నీ యవ్వ గిది గా శెంద్రిగాని పనే! ఎవన్మీద కోప మొచ్చిందో, గుడిసెలంటు వెట్టిచ్చిండు–దొంగ బేకూబ్‌గాడు....లపంగి సన్నాసి....బాగర్ల కొడుకు....” యిండ్లు గాలినోల్లదాంట్ల ఎవలెవలో సెర్పంచును తిడ్తాంరు.

అయిలయ్య గుడిసె సుట్టున్న అయిదారిండ్లు అంటుకున్నయ్. సగానెక్కువ గూడెం బూడ్దయ్యే తల్క గన గన మన్కంట పైరింజన ఉరొక్కచ్చింది. దాని మీద ఒచ్చిన మన్సులు సటుక్కున దిగి, పైపులు బయిటికిదీశి ఛాయిలేశింరు. ఇగ చాల్ జేసి– జెర్ర సేపట్లనె అగ్గి మంటలార్పింరు. బూద్ది మిగిలిచ్చింరు. గని వాండ్ల ఏడ్పు లార్పలె. వాండ్ల బత్కులు కాల్నయి. కాల్ననట్టే ఉన్నయ్. సల్లార్పినా వాండ్లకు సల్లారినట్టనిపిత్తలేదు. సమదాపమయిత లేదు.

అవ్. మల్ల ఎట్లైతది గన్క? దొడ్లె జీవాలొక్కన్ని సచ్చె, మిగిల్నయ్, సుర్రసుర్ర గాలంగ బెదిరిపాయె. ఇండ్లల్ల ఉన్న గింజ గిరువు బట్ట గుడ్డలు. ఎల్సం సామాండ్లు అన్నిటి తోటి గుడిసెల్ గుడిసెలే ఉంతాన్కి యాలుకాకుండ ఊడ్చకపాయె! ఎవ్వన్కండదు బాద?

“పటేల్ సాబ్ మీవోని తోటి మత్లబు అందగనె లగెత్కొచ్చినం. జొర్ మంటల్ భి సల్లార్చినం సూసోక! జెర్ర నువ్ మమ్ల కూడ సూసోకవాలె. మాకూడ కడ్పుంటది.” అంటన్నడు. సల్లా ర్పటం దొక్కచ్చినోలల్ల పెద్ద.

“హ హ్హ హ్హ........అ య్య య్య, సూస్కుంట, సూస్కుంట” పెశిడెంటు నగిండు. నవ్వెట్లొచ్చిందో యాడ్పించొచ్చిందో తెల్సుకోటం కష్టం.

“నా శేత్లే మున్నది? ఎవలెవలిండ్లార్పింరో, వాండ్లేమిమ్ముల అర్సుకుంటరు... దాక్టిరి గట్ల మా యింటి అరుగుమీద కూకుందురు, కల్దెప్పిచ్చిన....” పురాగ అనక్ముందె....“పా! పా! పటేల సాలొక్కలాయె తాగక నడ్వు” అనుకుంట ఒకొద్దక్కలు పైరింజనోల్లు సర్పంచు అడుగుల అడుగు లేసుకుంట వొయిండు.

ఈడ మల్లేశం కొడ్క సచ్చిండని, బంటు రాజయ్య తల్లి నడు మిరిగిందని, బత్కెటట్టు లేదని, శేతులు కాల్లు గాలినోల్లు....వాండ్ల యింటివాండ్లు సోకాలు బెడ్తాంరు.

గుడిసెల మీదినుంచి మంటలుబోయి, పొగలొస్తానయ్. ఊరోల్లుకూడ, బగబగ మండిన బాదలను ఇప్పటిదాక కన్నీళ్ళతోటి ఆర్పింరు. గిప్పుడు, కుముఁలుకుంట,

మూలుక్కుంట కూసున్నరు. పొగ అసొంటి దేదో గుండె లోపట్నించి, బయటెల్తాంది. పీక్కు బొబ్బలెక్క అరుస్తాంరు-వాండ్లు తాగు తుంట పండ్లతోటి బొక్క లిపస్తాండ్రు.

ఇగ జెర్ర గాంగనె, శెంద్రయ్య పటేలు పైరింజనోల్ల పెద్ద ఇద్దరు ఊళ్లె దిగుతాండ్రు సర్పంచు శెప్తాండు. 'గంత దూరం నుంచి వొచ్చిండ్రీల్లు.... శాల్ల కేమన్న ఒప్ప జెప్పాలె. రూపాయల్దీసి పెట్టుండ్రి, సచ్చి నోల్లను, దెబ్బల్దాకి నోల్లను, కాలినోల్లనేం జూస్తరు? అల్లకు గట్ల గీత రాసుంది.... శాల్లను తొందర్గ సాగసంపాలె.' సెప్పు కుంట, బాట పొంటి దొరలెక్క నడ్తాండు, శెంద్రయ్య.

మాట్లాడెటందుక్కె సాతనయితలేదు ఇగ మల్ల పడ్తారు? సర్పంచు శెంద్రయ్య, సప్ప మనోంటోడు. పొంగ ఎప్పలేప్పు లాల్ల కున్నయ్.

ఒక్క రాజయ్యడిగిండు. ధైర్నంజేసి-ఇగ మాతానేమున్నయ్ పటేలా మా పానా ల్దప్ప?- ఏడ్సుకుంట.

"గయ్యే ఇయ్య, మల్ల. పెండ్లాం లేదుర దాన్నమ్మి పై సదే" ఇంక బగ్గ శెడ్డ మాటలు తిట్టిండు.

నోరు గల్లోన్ని ఊరుగదా మల్ల —

సచ్చిన పీన్గను గాల వెట్టెటందుక్కె వొల్లు గాలినోల్ల బాగజేయించెటందుక్కె కొత్త ల్లేవు. ఇగ గీల కిచ్చెటందుక్కె-న్నింటొ స్తయ్ వాండ్లకు.

గట్ల అరుసుకుంటనే అయిలయ్య తాని కొచ్చిండు "సూడు అయిలయ్య మంటలిట్ల ఆపుజేసిన సాబ్‌లొచ్చినుర్రి. అల్లు సల్లార్ప కుంటే, ఈ ఆపతిల ఆదుకోకుంటే, మన మంత యాడుందుం? అల్లకు మనం రున పడి ఉన్నం. ఎంతనన్న మొట్టజెప్పుకోవాలె. తయారుజెయ్."

"తయారు జేశెటందుక్కెమున్నది. నీ కాల్లు మొక్కుత. పెండ్లాం పుస్తె మిగి లిచ్చి...."

గదైతె గదే సాయ్ ఇయ్యాలె! మల్ల పీండ్లు ఉత్తగపోతారు? గిది ఎవల్కి తప్పదు. ఉన్నోన్ని లేనోన్ని సమానంగ జూస్త. అందరి తాన ఒసూలు జేస్తాన్నం. ఎల్లకుంటే ఇగో పీండ్ల వాల్లొచ్చి ఏద్దొరి కితే గదే తీస్కపోతరు"-కదిలిండు పటేలు.

పైరింజనాయిన శిన్నగ నగిండు. ఊస్కుంట పటేలెన్కపోతాండు.

"నీ యవ్వ దునియ! పుస్తెలయిన సరె ఇయ్యమనె అరిచ్చంద్రులున్న రియాలేష థూ!-" అనుకున్నడు-అయిలయ్య సత్తెమ్మ సోశాలు కొట్టం కాడున్నరు. కాలినింట్ల ఏమి మున్నయో దేవులాడ్తాంది బిడ్డ బుచ్చాలు పక్కగుడిశె కాడ గిట్లనే వెదికిత్తాండ్రు. ఈన్నించి పోయినోల్లు!!

కప్పుల పేగు లేదుస్తున్న సప్పుడయి తాంది.

"గిదొక్కటే ఉన్నదే నాయిన" - ఏడ్పుగొంతు తోటి అనుకుంట, లంగ మీద కనుకోని, కాలిన కట్టెలు, బూడిద, శెత్త దాటుకుంట బయటికి ఒస్తాంది బుచ్చాలు.

అపుతల వాండ్లు, పీన్గల సుట్టు నక్క లిరిగినట్లు, గుడిసెలన్ని దిగ్గతనే పుర్రు.

గుడిసెలు కాలినోల్ల బతుకులు గిట్లయిన యని - కండ్ల పడెటట్టు గట్క కుంటది పగ్గిన బోకె. బిచ్చాలు శేతుల ఉన్నది.

★

